తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి | పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం,24.04.2024
పేజీలు : 08
Follow :

# అబద్ధాల బీఆర్ఎస్

## జూన్ 4న ఆ పార్టీ దుకాణం బంద్

- తెలంగాణ నీటిని ఏపీకి దోచిపెట్టినోళ్లు నీతులు చెప్పడమా?
- అందుకే కేసీఆర్ వ్యవస్థాపక దినోత్సవానికి దూరమైండు.
- 6 గ్యారంటీలపై ప్రశ్నిస్తే వ్యక్తిగత దూషణలు చేస్తారా?.
- ప్రజాలారా... ఆలోచించండి.. ఓటేయండి
- కరీంనగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 23 (జనం సాక్షి) :** 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో కమిషన్లకు కక్కుర్తి పడి క్రిష్ణా జలాల్లో తెలంగాణ వాటాను అక్రమంగా ఏపీకి దోచిపెట్టిన నేతలు కూడా నీటి జలాల పంపిణీపై మాట్లాడటమంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందని కరీంనగర్ ఎంపీ, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జనం నవ్వుకుంటారనే సోయి కూడా లేకుండా అపర మేధావి మాట్లాడుతున్నడు. గోదావరి, క్రిష్ణా జలాలు, ప్రాజెక్టుల గురించి మాట్లాడే అర్హత కూడా బీఆర్ఎస్ నేతలకు లేదు. మనకు రావాల్సిన నీళ్లను ఏపీకి దోచిపెట్టారు. కమిషన్లకు కక్కుర్తి పడి కట్టిన ప్రాజెక్టులన్నీ కూలిపోతున్నయి. మొన్న కాళేశ్వరం.. ఇయాళ పెద్దపల్లి ఓడేడు బ్రిడ్జీ ఇందుకు నిదర్శనం. బీఆర్ఎస్ పార్టీ చేసిన అరాచకాలు, మోసాల పట్ల ప్రజలు విసిగిపోయారు. ఆ పార్టీ నేతలు ఎన్ని మొసలి కన్నీరు కార్చినా, పొర్లు దండాలు పెట్టినా, బస్ యాత్ర కాదు కదా.... మోకాళ్ల యాత్ర చేసినా జనం నమ్మే పరిస్థితి లేదు. జనమే సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా బీఆర్ఎస్ ను నమ్మడం లేదు. ఈ విషయం కేసీఆర్ కు తెలుసుకాబట్టే ఈనెల 27న బీఆర్ఎస్ వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రచార సభలకే కార్యకర్తలు రావడం లేదు. ఇగ ఆ కార్యక్రమానికి ఎవరు రారని తెలిసే వ్యవస్థాపక దినోత్సవానికి దూరంగా ఉంటున్నారు. జూన్ 4న బీఆర్ఎస్ దుకాణం బంద్ కావడం తథ్యం అన్నారు. కాంగ్రెస్ నేతలు టీవీల్లో బ్రేకింగ్ ల కోసం బీజేపీపైన, నాపైన ఇష్టానుసారం వ్యాఖ్యలు చేస్తున్నారు. మంత్రి పదవిలో ఉన్నామనే సోయి లేకుండా వ్యక్తిగత దూషణలు చేస్తున్నారు. 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయడం లేదని, ప్రభుత్వ విధానాలపైన ప్రశ్నిస్తుంటే, వ్యక్తిగత దూషణలు, బూతులు తిట్టడం ఎంత వరకు న్యాయమో ప్రజలు ఆలోచించాలన్నారు. ఉన్నత పదవుల్లో ఉన్న వాళ్లు ఇతరులకు ఆదర్శంగా ఉండాలని నోటి కొచ్చినట్లు మాట్లాడుతే ప్రజలు సమయం చూసి కర్రు కాల్చి వాతపెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు హుందాగా వ్యవహరించాల్సిన అవసరం నేతలందరిపైనా ఉందని తెలిపారు.

# భారాస అంతులేని అవినీతి వల్లే..

## నిర్మాణంలోనే మానేరు బ్రిడ్జి కుప్పకూలింది

### ఈ ఘటనే ఆ పార్టీ నిర్లక్ష్యపాలనకు నిదర్శనం

### పదేళ్లపాలనలో అభివృద్ధి జరిగిందని చెప్పుకోవడం సిగ్గుచేటు

### మండిపడ్డ ముత్తారం కాంగ్రెస్ నాయకులు



**ముత్తారం (జనంసాక్షి )** పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామ శివారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గరిమెళ్ళపల్లి గ్రామాలను కలుపుతూ వేసిన మానేరు బ్రిడ్జి ఒక్కసారిగా కూలిపోవడంతో సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడుచొప్పరి సదానందం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ కలసి బ్రిడ్జిని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి ప్రభుత్వం 2016 ఆగస్టు నెలలో 49 కోట్లతో మంజూరైన నిధులతో పనులు ప్రారంభించిన పనులు పూర్తి పోవడంతో రెండో దఫాగా 11 కోట్లు మంజూరు చేసి ఆర్భాటంగా పనులు ప్రారంభించిన అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఆ రోజు శాసనసభ్యులుగా ఉన్న ప్రస్తుతం జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ మానేరు బ్రిడ్జిని 24 నెలల్లో పనులు పూర్తి చేసి ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల ప్రజల ఆకాంక్ష నెరవేస్తానని ఎంతో గొప్పలు చెప్పిన నాయకుడు 10 సంవత్సరంలో కూడా పూర్తి కాలేదని పనులను ప్రారంభించినప్పటి నుండి ఒకసారి కూడా సందర్శించిన పాపను పోలేదని హెద్దేవా చేసారు. అధికార పార్టీలో ఉన్నామనే అహంకారంతో కానీ కాంట్రాక్టర్లను ఇబ్బంది పెట్టి స్థానిక నాయకత్వం ప్రస్తుత జెడ్పి చైర్మన్ అప్పటి ఎమ్మెల్యే పుట్ట మధుకర్,నాయకులు కమిషన్ల తీసుకొని సదర్ కాంట్రాక్టర్ ఎలా పనిచేస్తున్నారానే పర్యవేక్షణ చేయక పోవడం తోపాటు నాణ్యత లోపించినా కూడా నాయకులు నిమ్మకు నీరెత్తినట్టు చూసి చూడనట్టు వదిలేయడం వల్లనే బ్రిడ్జి కూలిపోయే పరిస్థితి దాపురించిందాని అన్నారు. అంతేకాకుండా ఓడేడు

మిగతా 2లో..

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



**ముత్తారం(జనంసాక్షి):** మండలంలోని పారుపల్లి గ్రామా నికి చెందిన మధుసూదన్ (43) సంవత్సరాలు గల వ్యక్తి అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు అతడి కుమారుడు ఆకాష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుల పేర్కొన్నారు. మృతుడి కుమారుడు తెలిపిన వివరాల ప్రకారం.పారుపల్లి గ్రామంలో వ్యవసాయ కూలి చేసుకుంటున్నామని గత సంవత్సరం కూతురి వివా హానికి ఐదు లక్షల రూపాయలు వ్యవసాయ అవసరాల కోసం లక్షల రూపాయలు, ఎండలు సంభవిస్తున్న తరుణంలో పొలానికి సాగునిరు అందడం లేదని బోర్ వేయడం కోసం రెండు లక్షల రూపాయలను అప్పు తీసుకురావడంతో అప్పుడు ఎక్కువ అవడంతో భార్య భంర్తలు మనస్థాపానికి చెంది 12 తారీకు రోజున ఉదయం సమయంలో పురుగుల మందు సేవించినట్లు తల్లి సంధ్య తెలపడంతో హుటాహుటిన ఇంటికి చేరుకున్న ఆకాష్ తల్లిదండ్రులకు గ్రామస్తుల సహాయంతో పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా ప్రథమ చికత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఓ ఆసు పత్రి కి తరలించడం జరిగిందని. అక్కడ వైద్యులు పరీక్ష ల అనంతరం పరిస్థితి విషమంగా ఉందని తెలుపడంతో

మిగతా 2లో..







# నామినేషన్ల సందడి

## పార్లమెంట్ స్థానానికి 11 నామినేషన్లు

**పెద్దపల్లి,ఏప్రిల్ 23(జనంసాక్షి) :** పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి మంగళవారం 11 నామినేషన్లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులుగా దూడ మహిపాల్ (రెండవ సెట్) , తాళ్లపల్లి నరేష్ , రాచర్ల రాజేశం, ఇరికిల్ల రాజేష్, కట్కూరి సందీప్ (రెండవ సెట్) , సోల్లు రంజిత్ , యువతరం పార్టీ అభ్యర్థిగా చిలుక ఆనంద్, పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా (డెమోక్రటిక్) అభ్యర్థిగా మోతె నరేష్ (రెండవ సెట్), అలియన్స్ ఆఫ్ డెమోక్రాటిక్ రిఫామ్స్ పార్టీ అభ్యర్థిగా అంబోజు సుమలత, బి.ఎస్.పి పార్టీ అభ్యర్థిగా ఇరుకుల్ల రాజు నర్సయ్య , సోషలిస్ట్ పార్టీ (ఇండియా) అభ్యర్థిగా ములకల కనకయ్య తలా ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖ లు చేశారని, ఇప్పటి వరకు ముప్పై మూడు మంది అభ్యర్థులు 42 సెట్ల నామినేషన్ లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

**బిఎస్పి పార్టీ నుండి రాజ నర్సయ్య**

బహుజన సమాజ్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థిగా ఇరుకుల్ల రాజనర్సయ్య మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంలో నిజమైన బహుజనులకు, బహుజన ముసుగులో ఉన్న కార్పొరేట్ శక్తులకు మధ్య పోటీ నెలకొందన్నారు. 40 సంవత్సరాల పాటు దళితుల ముసుగులో ఉండి, ఏ ఒక్క దళితునికి మేలు చేయకుండా, దళిత వ్యతిరేక చర్యలకు పాల్పడి, అధికారాన్ని అనుభవించిన ప్రధాన పార్టీల అభ్యర్థుల చర్యలను గమనించాలని ప్రజలను కోరారు. మాదిగ జాతిని గౌరవించి తనకు టికెట్ ఇచ్చిన పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి, తెలంగాణ ఇన్చార్జి రాంజీ గౌతమ్,

మిగతా 2లో..

# రాజన్న సేవలో దేవాదాయ శాఖ కమిషనరు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని మంగళవారము దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకు అద్దాల మండపంలో వేదొక్త ఆశీర్వచం నిర్వహించగా ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ స్వామివారి శేష వస్త్రాలు, చిత్రపటాన్ని ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించడం,స్వామి వారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు.మహా శివరాత్రి,శివ కళ్యాణం,శ్రీ రామ నవమికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు

మిగతా 2లో..



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠశాల సామగ్రి పంపిణీ



**మనకొండూర్ (జనంసాక్షి):** మ్యాన్‌కైండ్ ఫార్మాస్యూటికల్ కంపెనీ ఆధ్వర్యంలో సీఎస్ఆర్(కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ)లో భాగంగా మనకొండూర్ మండలం లోని రంగపేట ప్రాథమిక పాఠశాలలోని 40 మంది విద్యార్థులకు మంగళవారం పాఠశాల సామగ్రిని అందజేశారు. స్కూల్ బ్యాగ్స్, లంచ్ బాక్స్, వాటర్ బాటిల్స్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్, మ్యాన్ కైండ్ ఏరియా మేనేజర్ అమ్ముల తిరుమలేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ మంజుల, సంస్థ ప్రతినిధులు ప్రశాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### భారాస అంతులేని అవినీతి వల్లే..

అడవి,శ్రీరాంపూర్ ఖమ్మంపెల్లి గ్రామల మానేరులో చేపట్టిన చెక్ డ్యాములు నిర్మాణంలో నాణ్యత లోపించడం వల్ల వరద కొట్టకపోవడం జరిగింది.ప్రతి పనిలో అప్పటిన బిఆర్ఎస్ నాయకత్వం కమిషన్ల కోసం ఆశించి పనులు నాణ్యత లేకున్నా కళ్ళు మూసుకొని కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు చేసి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం జరిగింది వారు తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు మళ్లీ ప్రజలకు వద్దకు వచ్చిఅభివృద్ధి జరిగిందని చెప్పుకుంటు ఓట్లు అడుగడంసిగ్గుచేటు అని అన్నారు. అభివృద్ధి పేరుతో అవినీతి పాలనకు పాల్పడ్డ బిఆర్ఎస్ నాయకత్వానికి ప్రజల వద్ద ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని దీనికి పూర్తి బాధ్యత వహిస్తూ ప్రస్తుత జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేసారు. బ్రిడ్జి నాణ్యత లోపంపై పూర్తి విచారణ చేపట్టి సదర్ కాంట్రాక్టర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ యాదగిరిరావు, మాజీ సర్పంచ్ సిరికొండ బక్కరావు,ముత్తారం మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్ ముత్తారం మాజీ సర్పంచ్ రజిత రఫీ ఓడేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది

### రాజన్న సేవలో దేవాదాయ శాఖ కమిషనరు..

కలుగకుండా ఆలయ ఈవో ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసి విజయవంతం చేయడం జరిగిందన్నారు.రాజన్న కోడెల అవకతవకలపై నా దృష్టికి రావడం జరిగిందని,దానిపై విచారణ చేపట్టడం జరుగుతుందనీ,క్యులైన్లో కూడా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఆయన వెంట ఆర్డిఓ రాజేశ్వర్, ఆలయ ఈవో క్రిష్ణ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పుల బాధతో రైతు మృతి

హుటాహుటిన అంబులెన్స్ హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్ కి ఆసుపత్రిలో చేర్పించగా మంగళవారం రోజు చికిత్స పొందుతూ పూసల మసుధన్ మృతి చెందినట్లు ఆకాష్ తెలిపారు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు.

## పెద్దపల్లిలో నామినేషన్ల సందడి

రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్, రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ ఎం బాలయ్య, రాష్ట్ర కమిటీకి రాజనర్సయ్య కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గ బీఎస్పీ ఇంచార్జి పేగ నరేష్, రామగుండం నియోజకవర్గ ఇంచార్జి ఇరికిల్ల కనకయ్య, నియోజకవర్గ అధ్యక్షులు జనగామ లింగయ్య, సీనియర్ నాయకులు జింక ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## ‘ట్రినిటి’లో విద్యార్థుల స్నాతకోత్సవం

**పెద్దపల్లి,ఏప్రిల్ 23(జనంసాక్షి) :** ఏమిటి మోడల్ ప్రైమరీ పాఠశాలలో మంగళవారం యూకేజీ విద్యార్థుల స్నాత కోసం.(గ్రాడ్యుయేషన్ డే) ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు నృత్య ప్రదర్శన మరియు ప్రతిభాపాటవాలతో చూపరులను అలరించారు.ఈ కార్యక్రమానికి ట్రినిటి విద్యా సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మరియు స్థానిక మున్సిపల్ ఛైర్పర్సన్ దాసరి మమతా రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థులను అభినందించారు .ఈ సందర్భంగా దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు శైశవ దశలో (ప్రీ ప్రైమరీ స్టేజి



)ఉత్సాహంగా ఉన్నప్పుడే వారు సర్వతోముఖాభివృద్ధి సాధిస్తారని తెలిపారు.ట్రినిటి పాఠశాలలో శిశు కేంద్రిత విద్యా వ్యవస్థ అమలుపరచడం ద్వారా విద్యార్థులు స్వయం వికాసం చెందుతారని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థుల ప్రదర్శనలు తిలకించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## కార్యకర్తల అభీష్టం మేరకు నిర్ణయాలు

**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు. కొంకటి లింగమూర్తి**

**పెద్దపల్లి,ఏప్రిల్ 23(జనంసాక్షి) :**
బీఆర్ఎస్ నాయకత్వం కార్యకర్తల అభీష్టం మేరకు నిర్ణయాలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యుడు, సీనియర్ నాయకుడు కొంకటి లింగమూర్తి అన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిన వారికే ఎంపీ అభ్యర్థులుగా అవకాశం ఇస్తే పార్టీ శ్రేణులు ఉత్సాహం చూపడం లేదని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిదిలో 4 లక్షలకు పైగా మాదిగల ఓట్లున్నాయని, తనకు అవకాశం ఇస్తే మాదిగ జాతి మద్దతు ఇస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా అధిష్టానం పునపరిశీలన చేసి మాదిగ బిడ్డనైన తనకు పెద్దపల్లి ఎంపీ బీ ఆర్ ఎస్ టికెట్ ఇవ్వాలని కోరారు. సమావేశంలో రేణికుంట్ల సతీష్ ఉన్నాడు.

## సన్మానం



పెద్దపల్లి,ఏప్రిల్ 23(జనంసాక్షి) : జూలపల్లి మండల కేంద్రంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమానికి హాజరైన పెద్దపల్లి శాసన సభ్యులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణ రావు కి మరియు పెద్దపల్లి పార్లమెంట్ లోకసభ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ కి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి పుష్ప గుచ్ఛం అందించి, పూలమాల వేసి,శాలువా కప్పి స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, జూలపల్లి మాజీ సర్పంచ్ దారబోయిన నరసింహ యాదవ్ . ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బోద్దుల లక్ష్మణ్, మస్రత్ అలీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొమ్ము పోచాలు ,స్వామి ,పలురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయంలో ధారబోయిన నరసింహ యాదవ్ ప్రత్యేక పూజలు



**పెద్దపల్లి(జనంసాక్షి):** జూలపల్లి మండల కేంద్రం లోని రాజరాజేశ్వర ఆలయం లో అంజనేయ దీక్ష స్వాముల తో కలిసి బీక్ష చేసి తదుపరి భక్తులకు అన్నదానం చేసిన. దాత మాజీ సర్పంచ్ ల పోరం అధ్యక్షుడు ధారబో యిన నరసింహ యాదవ్. నల్ల మనోహర్ రెడ్డి కొంజర్ల వెంకటయ్య అడువాల తిరుపతి బండి స్వామి,రాజయ్య కొమ్మ పోచాలు, ఐల య్య, చిలువేరు మహేష్ గంగిపెల్లి శ్రీను వెంకటరమణ రవి పాతకుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి భజన పోటీలలో ద్వితీయ బహుమతి

**శంకరపట్నం(జనంసాక్షి):**రాష్ట్రస్థాయి భజన పోటీలలో కేశవపట్నం గ్రామానికి చెందిన శివకేశవ భజన మండలి సభ్యులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు భజన మండలి సభ్యులు రాసమల శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు . కరీంనగర్ జిల్లా, చొప్పదండి, మండలం రుక్మాపూర్ గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ నిర్వహణ కమిటి అధ్వ ర్యంలో లో చేపట్టిన హరినామ సంకీర్తనలు రాష్ట్ర స్థాయి భజన పోటీలలో కరీంనగర్ జిల్లా, నియోజ కవర్గం లోని, శంకరపట్నం మండలం, కేశవపట్నం గ్రామాని కి చెందిన శివకేశవ భజన మండలి సభ్యులు పాల్గొని హరినామ కీర్తన భజనలు అత్యంత ప్రతిభ కనబరచ దంతో నిర్వాహకులు భజన ప్రియులు, ద్వితీయ స్థానానికి ఎంపిక చేయడంతో నిర్వహణ బృందం ద్వితీయ స్థానం సాధించిన భజన మండలి సభ్యులకు బహుమతులను అందజేసినట్లు తెలిపారు.పోటీల్లో భజన మండలి సభ్యులు నాగభూషణం, ప్రమోద్, బొంగోని శ్రీనివాస్, మొలంగూరి రాజ్ కుమార్, తనుకు శ్రీనివాస్, ఆకుల కుమారస్వామి, దొమ్మటి వెంకటేష్, తనుకు శ్రీనివాస్, బొంగోని కృష్ణ స్వామి, రాసమల్ల శ్రీనివాస్, కళ్ళెపెల్లి క్రాంతి కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ఆపదలో ఉన్నవారికి అండగా నేనున్నా

**– మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్**

పెద్దపల్లి,ఏప్రిల్ 24(జనంసాక్షి) : జూలపల్లి మండల కేంద్రానికి చెందిన బత్తిని ఓదెలు ముదిరాజ్ ఇటీవలే అనారోగ్య కారణాల చేత హాస్పిటల్ లో వెంటిలేటర్ మీద చికిత్స పొందుతుండగా వారి కుటుంబ సభ్యుల వినతి మేరకు గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ కరీంనగర్ లోని హాస్పిటల్ కి వెళ్లి వైద్యాధికారులతో ఫీజును తగ్గించడమే కాకుండా, అతనిని తిరిగి మామూలు స్థితికి తీసుకువచ్చిన కెల్విన్ హాస్పిటల్ యాజమాన్యానికి మరియు సిబ్బందికి, నేనున్నా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రఘువీర్ సింగ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు వారి కుటుంబ సభ్యులు, బంధువులు, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు పాఠశాల సామగ్రి పంపిణీ

**జమ్మికుంట(జనంసాక్షి):**మ్యాన్‌కైండ్ ఫార్మాస్యూటికల్ కంపెనీ, సహచర చిల్డ్రన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సీఎస్ఆర్(కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ)లో భాగంగా జమ్మికుంట పట్టణంలోని స్పందన అనాథ ఆశ్రమం లోని 40 మంది విద్యార్థులకు మంగళవారం పాఠశాల సామగ్రిని అందజేశారు. స్కూల్ బ్యాగ్స్, లంచ్ బాక్స్, వాటర్ బాటిల్స్‌ను సహచర హిస్పిటల్ పిల్లల వైద్య నిపుణులు డా. తిరుపతయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ వీరస్వామి, సంస్థ ఏరియా మేనేజర్ తిరుమలేష్, సంస్థ ప్రతినిధులు ప్రశాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

**-రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రతిష్టపన**



మల్లాపూర్ :ఏప్రిల్23(జనంసాక్షి).కొత్త దాంరాజ్ పల్లి గ్రామం లో ఎల్లమ్మ ఆలయ ప్రతిష్టపన కార్యక్రమం లో భాగంగా ఆలయం లో ప్రతిష్ఠించిన ఎల్లమ్మ తల్లి ని దర్శించున్న టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు హనుమాన్ జయంతి సందర్భంగా పాత దాంరాజ్ పల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం లో ప్రతేక పూజలు నిర్వహించి హనుమంతుడిని దర్శించుకున్నా టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు. ,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్న రెడ్డి,టీపీసీసీ ఫిషర్మాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, ఇప్పపల్లి గణేష్, గోపిడి నరేష్, మొగిలి రాజేందర్, కల్లెడ గంగాధర్,మామిడి రాజశేఖర్ రెడ్డి,బద్దం సుధాకర్ రెడ్డి, పులి అశోక్,బైండ్ల శ్రీకాంత్ తదితరులుఈ కార్యక్రమం లో గౌడ సంఘ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు . పాల్గొన్నారు

### విద్యార్థులు సమజాసేవ చేసే స్థాయికి ఎదగాలి

**ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు**

**సూర్య గ్లోబల్ స్కూల్ లో వార్షికోత్సవ వేడుకలు**




**జగిత్యాల బ్యూరో, ఏప్రిల్ 23,(జనంసాక్షి):**
విద్యార్థులు భవిష్యత్తులో సమాజానికి సేవచేసి స్థాయికి ఎదిగి తల్లితండ్రులు, గురువులకు పేరు తీసుకు రావాలని ట్రస్మా జగిత్యాల జిల్లా అధ్యక్షులు సూర్య గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ బోయినిపెల్లి శ్రీధర్ రావు అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం సూర్య గ్లోబల్ స్కూల్‌లో “సూర్య షైనింగ్ మూమెంట్స్2024” నిర్వహించిన కార్యక్రమం ఆద్యంతం విద్యార్థుల కేరింతలతో అట్టహాసంగా జరిగింది. కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి శ్రీధర్ రావు, డైరెక్టర్లు బియ్యాల హరిచరణ్ రావు, మౌనికా రావులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా బోయినిపెల్లి శ్రీధర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు నేటి సమాజంలో సెల్ ఫోన్ , టీవీ లకు బానిస కాకుండా, తల్లిదండ్రులు చెప్పిన మాటలు వింటూ, గురువులు చూపిన దారిలో నడుస్తూ, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావలని సూచించారు.డైరెక్టర్లు, బోయినిపెల్లి శ్రీధర్ రావు, మౌనిక రావు, బియ్యాల హరిచరణ్ రావు, జువ్వాడి హరిచరణ్ రావు , రజితారావు, సుమన్ రావు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డ్స్ అందించిన గోపాలరావు



**ముస్తాబాద్ ఏప్రిల్ 23 ( జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం,మోహినికుంట ప్రాథమిక పాఠశాల లో.విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులతో సమావేశం ఈ అకాడమిక్ చివరి.సమావేశమైనందున సమావేశంలో విద్యార్థిని విద్యార్థులకు ఆన్లైన్ ప్రోగ్రెస్ కార్డ్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ సంవత్సరము గురుకుల 5వ తరగతి విద్యార్థు లు 17 మంది ఎంపిక కావడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకు ంట్ల గోపాల్ రావు . ప్రధానోపాధ్యాయులు బాపురెడ్డి. అంజిరెడ్డి. లక్ష్మణ్ గౌడ్. హసీనా . గిరీష్ రావు .అంగన్వాడి టీచర్. లతా. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## వడదెబ్బతో ఉపాధి హామీ కూలి మృతి



**మంథని, (జనంసాక్షి) :** మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంథని మండలం విలోచవరం గ్రామపం చాయతీ పరిధిలో గల ఊర చెరువులో మంగళ వారం పూడిక తీత పనికి వెళ్లిన అక్కపాక లక్ష్మి అనే ఉపాధి హామీ కూలి వడదెబ్బతో మృతి చెందింది. ఉపాధి పనిచేస్తుండగా లక్ష్మీ స్పృహ తప్పి పడిపోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్ పై అధికారులకు విషయాన్ని తెలియజేసి 108 వాహనానికి కూడా ఫోన్ చేయగా వాహనం వచ్చేసరికి అప్పటికే ఆమె మరణించినట్లు ధృవీకరించారు . టెక్నికల్ అసిస్టెంట్, ఏపీఓ, ఎంపీడీవో, ఏపీడిలు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సంఘటన స్థలానికి చేరుకున్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి గారు మరణించిన వారి కుటుంబాన్ని పరామర్శిస్తూ ప్రభుత్వ నిబంధన ప్రకారము ఉపాధి హామీ చట్ట ప్రకారము కూలీ కుటుంబానికి రావలసినటువంటి బెనిఫిట్స్ రెండు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వడానికి సంబంధిత ధ్రువపత్రాలను తొందరగా సమర్పించాలని మండల అధికారులను ఆదేశించారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా

### హనుమాన్ భక్తులు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది



వీణవంక ఏప్రిల్ 23 (జనం సాక్షి)వీణవంక మండలంలోని వీణవంక మండల శాఖ ఆధ్వర్యంలోమామిడాలపల్లి గ్రామంలోనీ సోమవారం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నుండి వీణవంక లోని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవాలయం వరకు జై శ్రీరామ్ జై హనుమాన్ నామ స్మరణాలతో ర్యాలీ కొనసాగింది హనుమాన్ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు హనుమాన్ మాల దారులు హనుమాన్ భక్త హిందూ బంధువులు అందరూ కలసి సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.హిందువులందరు ఐక్యత తో కలిసి కట్టుగా ఉండాలని రాబోయే రోజుల్లో హిందూ మతం ఐక్యతే ముఖ్యమని భావించి ప్రతీ ఒక్క హిందువు ఆలోచించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోవింద మాలదారులు రఘు.నర్సింహ రాజు.ఆదిరెడ్డి సంపత్ రావు.నరేశ్.మల్లారెడ్డి. సదానందం .గణపతి. శ్రీనివాస్.గోవింద రెడ్డి.సురేందర్ రెడ్డి.సమ్మయ్య.గోపి.రవీందర్. శ్రీనివాస్. సంతోష్ .రాకేష్.వంశి సదానందం.శివ.వెంకటేశ్ రామ్.లక్షన్.వీరస్వామి.ఎల్లయ్య గౌడ్.నాని .శ్రీనివాస్.మండలంలోని వివిధ గ్రామాల హిందూ బంధువులు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

## ఎక్లాస్ పూర్ చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన మంథని ఆర్డిఓ హనుమా నాయాక్




**మంథని, (జనంసాక్షి) :** లోక్ సభ ఎన్నికలలో బాగంగా ఏర్పాటు చేసిన పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఎక్లాస్పూర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్టు ను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి,ఆర్.డి.ఓ మంథని హనుమా నాయక్ తనిఖీ చేసి చెక్ పోస్టు సిబ్బందికి తగు సూచనలు జారీ చేసారు.చెక్ పోస్ట్ లో నియమించబడిన సిబ్బంది విధులలో అశ్రద్ద వహిస్తే నిభందనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతీ 8 గంటలకు ఒక టీం చొప్పున మొత్తం (3) టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి టీం లో ఒక మేజిస్ట్రేట్ స్థాయి అధికారి, ఒక హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు పోలీసు కానిస్టేబుల్ లను, 1 ఫారెస్ట్, 1 అబ్కారి పోలీసు కానిస్టేబుల్ లను షిఫ్ట్ వారిగా నియమించడం జరిగిందని తెలిపారు. భద్రతా నిమిత్తమై ప్రతీ చెక్ పోస్ట్ లో సి.సి. టి.వి. కెమెరాలను అమర్చడం జరిగిందని తెలిపారు. చెక్ పోస్ట్ వద్ద త్రాగు నీటి సదుపాయం, కూలర్ ల ఏర్పాటు ను పరిశీలించారు. చెక్ పోస్ట్ సిబ్బంది జిల్లా సరిహద్దు నుండి వచ్చి పోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని మరియు రూ. 50,000 నగదు కంటే ఎక్కువగా ఉంటె సీజ్ చేయాలని, సీజ్ చేసిన నగదుకు రసీదు ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. రూ. 10 లక్షల నగదు కంటే ఎక్కువ నగదు లభ్యమైనచో ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ వార్కి సదరు నగదు ను అందజేసి కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

## పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించిన జడ్పీ చైర్మన్ పుట్ట మధు




**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత తీసుకువచ్చి అమలు చేస్తానని మాయ మాటలు చెప్పి.. ఆ హామీలను ఒక్కటి అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంఛార్జి పుట్ట మధూకర్ విమర్శించారు. బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు హరీష్‌రావు ప్రతిపాదనలను ఆమోదిస్తూ పెద్దపల్లి జిల్లా మంథనిలోని ఏఎంసీ మార్కెట్ యార్డులో రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల మంథని నియోజకవర్గ ఇంఛార్జి ఓరుగంటి వెంకటర మణారావుతో కలిసి పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పోస్టుకార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడి కొనుగోలు విధానాన్ని, సమస్యలను అడిగి తెలుసుక న్నారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు హామీలు ఇచ్చిందని మరి ఇంకా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రైతులకు రూ. రూ. 500 బోనస్, రూ. 15వేల రైతు బంధు, రుణ మాఫీ పథకాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి చేయలేదని, మళ్లీ జనవరి 6వ తేదీన ఓ టీవీ ఛానెల్ ఇంటర్వ్యూలో నెల రోజుల్లో రుణమాఫీ చేస్తామని చెప్పారని అంటే ఫిబ్రవరి 6వ తేదీ వరకు రుణమాఫీ చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కనీసం రైతు రుణమాఫీ ప్రక్రియను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మొదలు పెట్టక పోవడం బాధకం మన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కరెంట్, సాగు, తాగునీటి సమస్యలు ఎక్కువ అయ్యాయన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీళ్లు ఉంచుకొని కూడా రైతులకు నీళ్లు ఇవ్వలేదన్నారు. రైతులను కడుపులో పెట్టుకొని చూసుకున్న ఏకైక వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. రైతు బాగు పడితే. .దేశం బాగు పడుతుందని భావించి రైతులకు కరెంట్ ఇచ్చి, నీళ్లు ఇచ్చి, పెట్టుబడి ఇచ్చిన నాయకుడు కేసీఆర్ అన్నారు. గతంలోని బీఆర్ఎస్ పాలనను, ప్రస్తుత కాంగ్రెస్ పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వచ్చేలా, ప్రజలకు సేవ చేసేలా కరు కాల్చి వాత పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటు వేయాలని ఆయన కోరారు

## ఓడేడ్ బ్రిడ్జి కూలిపోవడంపై ప్రభుత్వ విచారణ

### కాంట్రాక్టర్ నాసిరకం పనులు, కమిషన్ల కక్కుర్తి కి ఘటన నిదర్శనం

### విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మానేరు నదిపై కట్టిన ఓడేడు బ్రిడ్జి ఈదురు గాలికి కూలిపోవడంపై స్థానిక మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు స్పందించారు. మంథని నియోజకవర్గంలోని మహా ముత్తారం మండలంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓడేడ్ బ్రిడ్జి కూలిపోవడంపై ప్రభుత్వ పరంగా విచారణ జరిపించాలని స్థానిక ఎమ్మెల్యేగా రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డిని కోరడం జరిగిందన్నారు. కాంట్రాక్టర్ నాసిరకం పనులు, అప్పటి పాలకుల కమిషన్ల కక్కుర్తికి ఈ ఘటన నిదర్శనమని ఆయన ఆరోపించారు. ఓడడు బ్రిడ్జి కూలిపోయిన సమయంలో అక్కడ ప్రజలు ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. అలాగే ఇటీవల ప్రారంభించిన ఖమ్మంపల్లి బ్రిడ్జి నాణ్యత ప్రమాణాలపై అనుమానాలు ఉన్నాయని, వాటిపై విచారణ జరపాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# చికాగోఅమరులు చిందించిన నెత్తుటి సాక్ష్యం మేడే

**అమరుల ఆశయ సాధనకై పోరాడుదాం**

**138వ మే డే పోస్టర్ ఆవిష్కరణలో**

**ఏఐటీయూసీ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ**

**కడారి సునీల్.. పిలుపు**




**సుల్తానాబాద్,ఏప్రిల్ 23(జనంసాక్షి) :** 138వ మే డే విజయవంతం కొరకై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గోడ పోస్టర్లు కరపత్రాలు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నీ ఏఐటీయూసీ కార్యాలయంలో మేడే పోస్టర్స్. కరపత్రాలు. ఏఐటీయూసీ. డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ ఆవిష్కరించారు. అనంతరంకడారి సునీల్. మాట్లాడుతూ 138వ మే డే విజయవంతం కై. శ్రమజీవులు.ఐక్యంగా ఊరు వాడ కంపెనీ కారా?నా. ఐకెపి రైస్ మిల్స్ గోడౌన్స్ రైల్వే. సింగరేణి ఎన్టిపిసి. అసంఘటిత. ప్రభుత్వ రంగ సంస్థలలో.. ఎర్ర జెండాలు ఎగురవేసి. చికగో అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించాలని.కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.1886లో పని గంటల తగ్గింపుకై జరిగిన విరోచిత పోరాటంలో చికాగో అమరవీరుల నెత్తురు చిందించిన చరిత్ర ప్రపంచవ్యాప్తంగా మరువలేమన్నారు.ఆనాడు పని గంటలు తగ్గింపుకై పోరాటాలు చేసి సాధించుకున్నమని.నేడు ఆ హక్కులను కాపాడుకోవడానికి మళ్లీ పోరాటాలు చేయవలసిన పరిస్థితి వస్తుందని అన్నారు.. మే 1న. చికాగో అమరవీరుల వారోత్సవాలు కార్యక్రమాలు విజయవంతం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కడారి తిరుపతి.. జిల్లా కమిటీ సభ్యులు భూత్కూరు పోచమల్లు. నర్ర సతీష్. పెద్దపల్లి ఏఐటీయూసీ మున్సిపల్ నాయకులు. దాడి ఓదెలు. పెసర్ లింగయ్య. రాయమల్లు. దాడి మల్లయ్య. కొత్తూరు భాస్కర్. కుమార్ హరీష్. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ మహమ్మాయిదేవి బ్రహ్మోత్సవాలు

### భారీ సంఖ్యలో హాజరైన భక్తులు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 23(జనం సాక్షి) :** మండలంలోని చిన్నకల్వల గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ మహమ్మాయి దేవి బ్రహ్మోత్సవాలు గత నాలుగు రోజులుగా అంగరంగ వైభవంగా జరిగాయి. చివరి రోజు మంగళవారం రోజున వివిధ రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మహమ్మాయిదేవికి మొక్కులు చెల్లించుకున్నారు. వేద బ్రాహ్మణ పండితులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహమ్మాయి దేవి దయతో ఈ ప్రాంత ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరారు. మహమ్మాయిదేవికి ప్రత్యేక మొక్కులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ వెంకటా చార్యులు రాధాకృష్ణమాచార్యులు ,దేవరకొండ చంద్రప్రకాశాచార్యులు శృతిలయ ,ఎంపీపీ బాలాజీ రావు, మాజీ సర్పంచ్ రమేష్ ,ఎంపీటీసీ సభ్యులు గుర్రం సంపత్ ,ఎంపీపీ బండారు స్రవంతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి



**ముస్తాబాద్ ఏప్రిల్ 23 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాలలో హనుమాన్ జయంతి నిర్వహించారు ముస్తాబాద్ పట్టణంలో మంగళగడ్డ వీరాంజనేయ ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ బండారి సత్తయ్య ఆధ్వర్యంలో, హెూమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేసి ప్రదక్షిణలు హనుమాన్ భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు, హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామంలో ఊరేగింపు నిర్వహి ంచారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు మహిళలు హారతులతో పాల్గొన్నారు

## అయ్యప్ప 21వ వార్షికోత్సవ వేడుకలు



**ముస్తాబాద్ ఏప్రిల్ 23( జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలో శ్రీశ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో యువ యొక్క వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, సుబ్రభారత సేవా గణపతి హెూమం నవగ్రహ శాంతి హెూమం పంచముక్త అభిషేకాలు మహా పడిపూజ మహత్వం, శ్రీశ్రీ శాంతి సరుకులు రాజు గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించబడినది, ఈ కార్యక్రమంలో, ఎంపీపీ జనగామ శరత్ రావు, మాజీ సర్పంచులు సడిమెల్ల ఎల్లం, బాలాజీ, సత్యనారాయణ, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు

## ఘనంగా చల్మెడ జన్మదిన సంబరాలు




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (జనంసాక్షి).**వేములవాడ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.వేములవాడ అర్బన్ మండలం నంది కమాన్ వద్ద బిఆర్ఎస్ పార్టీ అర్బన్ మండల శాఖ ఆధ్వర్యంలో కేకు కట్ చెసి సీట్ల పంపిణీ చేశారు.పలువురు నాయకులు మాట్లాడుతూశ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ కు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మ్యాకల రవి, ఎంపీపీ బూర వజ్రమ్మ బాబు, సెస్ డైరెక్టర్ రేగులపాటి హరిచరణ్ రావు, మాజీ వైస్ ఎంపీపీ ఆర్ సి రావు పలు గ్రామాల తాజా,మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివాలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శివాలయంలో చైర్మన్ అల్లంకి సత్యనారాయణ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు .శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ మాట్లాడుతూ హనుమాన్ దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని రైతులందరూ పాడిపంటలతో కళకళలాడాలన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ ,డైరెక్టర్లు గందె రాజు, చేపూరి రవీందర్ గౌడ్ ,న్యాతరి శ్రీలత ,దూడం లింగమూర్తి ,వ్యాపారి పల్ల రాములు, వల్ల కొండ మహేష్ ,వల్ల కొండ రమేష్ ,అల్లంకి అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లిరోజు సందర్భంగా మానసిక వికలాంగులకు అన్నదానం

### ఆదర్శంగా నిలుస్తున్న ఎలగందుల మల్లేష్ రాజేశ్వరి దంపతులు




**సుల్తానాబాద్,ఏప్రిల్ 23(జనంసాక్షి) :** పెళ్లిరోజు సందర్భంగా ఎలాంటి ఆడంబరాలకు తావియ్యక మానసిక వికలాంగులకు అన్నదానం చేసి ఆదర్శంగా నిలిచారు ఆ దంపతులు. సుల్తానాబాద్ మున్సిపల్ మూడవ వార్డుకు చెందిన ఎలగందుల మల్లేష్ రాజేశ్వరి 41వ పెళ్లిరోజు సందర్భంగా పట్టణంలోని మానసిక పునరావస కేంద్రంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఎలగందుల మల్లేష్ మాట్లాడుతూ తన పెళ్లిరోజును పురస్కరించుకొని మానసిక వికలాంగులకు అన్నదానం చేయడం సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొలిపాక రవీందర్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తొర్రి కొండ ప్రభాకర్ ,మూడో వార్డు కౌన్సిలర్ భర్త రఫిక్ ,పాత్రికేయులు సుమన్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఉదృతంగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 23(జనం సాక్షి) :** ఇసుక క్వారీలను రద్దు చేయాలంటూ మండలంలోని గట్టేపల్లి గ్రామం మానేరు పరివాహక ప్రాంతం వద్ద అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. రిలే నిరాహార దీక్షలు 18 వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా గట్టపల్లి గ్రామానికి చెందిన అఖిలపక్ష కమిటీ నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు ,ఎంపిటిసి సభ్యులు శీలం శంకర్, మాజీ సర్పంచులు కోడి కనకయ్య ,నల్లవెల్లి రాజమౌళి గుర్రం శ్రీనివాస్ గౌడ్ ,అనుమాల బాపూరావు తదితరులు మాట్లాడుతూ ప్రజల త్రాగునీరు సాగునీటికి ప్రమాదకరంగా మారిన మానేరు ఇసుక క్వారీలను ప్రభుత్వం సంబంధిత అధికారులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల తమ యొక్క ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని ఆందోళన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిగణలోకి తీసుకొని రైతుల తో చెలగాటం ఆడుతున్న ఇసుక క్వారీలను వెంటనే రద్దు పరచాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు విన్నవించారు. లేనియెడల ఎంతటికైనా వెనకాడేది లేదని గత ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా ఇష్టా రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చిన 18 ఇసుక క్వారీలను వెంటనే రద్దు పరచాలన్నారు.

### తుమ్మ రాజ్ కుమార్, ఏఎస్ఐలు తిరుపతి, తిరుపతిరావులకు సన్మానం



**సుల్తానాబాద్,ఏప్రిల్ 23(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామ శివారులో గల శ్రీ శ్రీ శ్రీ మహమ్మాయి దేవి బ్రహ్మోత్సవాలు చివరి రోజు సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసిన అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ డైరెక్టర్లచే వేద పండితులు తీర్థప్రసాదాలు చిరు సత్కారం యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ కు చేయ డం జరిగినది.ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ మన తెలంగాణలోనే ఏకైక దేవా లయం శ్రీశ్రీశ్రీ మహామాయి దేవి అమ్మవారి దేవాలయం మన ప్రాంతంలో ఉండడం మన అదృష్టం అని అన్నారు కృష్ణమూర్తి ఆచార్యులు ,చిరుమోజీ వీరాచారి ,రైతులు మరియు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో రైతు మృతి



**ముత్తారం జనంసాక్షి** /ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన మధుసూదన్ (43) సంవత్సరాలు గల వ్యక్తి అప్పుల బాధతో పురుగుల మందు తాగి చెందినట్లు మృతుడి కుమారుడు ఆకాష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుల పేర్కొన్నారు. మృతుడి కుమారుడు తెలిపిన వివరాల ప్రకారం.పారుపల్లి గ్రామంలో వ్యవసాయ కూలి చేసుకుంటున్నామని గత సంవత్సరం కూతురి వివాహానికి ఐదు లక్షల రూపాయలు వ్యవసాయ అవసరాల కోసం లక్షల రూపాయలు, ఎండలు సంభవిస్తున్న తరుణంలో పొలానికి సాగునిరు అందడం లేదని బోర్ వేయడం కోసం రెండు లక్షల రూపాయలను అప్పు తీసుకురావడంతో అప్పుడు ఎక్కువ అవడంతో భార్య భర్తలు మనస్థాపానికి చెంది 12 తారీకు రోజున ఉదయం సమయంలో పురుగుల మందు సేవించినట్లు తల్లి సంధ్య తెలపడంతో హుటాహుటిన ఇంటికి చేరుకున్న ఆకాష్ తల్లిదండ్రులకు గ్రామస్తుల సహాయంతో పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా ప్రథమ చికత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఓ ఆసుపత్రి కి తరలించడం జరిగిందని. అక్కడ వైద్యులు పరీక్షల అనంతరం పరిస్థితి విషమంగా ఉందని తెలుపడంతో హుటాహుటిన అంబులెన్స్ హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్ కి ఆసుపత్రిలో చేర్పించగా మంగళవారం రోజు చికిత్స పొందుతూ పూసల మసుధన్ మృతి చెందినట్లు ఆకాష్ తెలిపారు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు.

## అనుమతు లేకుండా డీజే పెడితే చర్యలు తప్పవు

## ఎస్ఐ శేఖర్ రెడ్డి



**ముస్తాబాద్ ఏప్రిల్ 23 ( జనం సాక్షి)**నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకు ంటావ ున్నారు, ఫంక్షన్ హాల్ లో నిర్వాహకులు డీజే ఓనర్స్ ను ముస్తాబాద్ ఎస్సై కే శేఖర్ రెడ్డి హెచ్చరించారు, డీజే ఓనర్స్ తో అనే సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల నియమాల్ని దృష్టిలో పెట్టుకొని ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించిన ముందుగా ఎన్నికల అధికారి ,యొక్క అనుమతి తీసుకుని నిర్వహించాలని లేకపోతే చట్టప˘రమైన చర్యలు ఉంటాయని అన్నారు అనవసరంగా కేసుల పాలు కావద్దని యువకులకు సూచించారు

## పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ



**ముస్తాబాద్ ఏప్రిల్ 23 ( జనం సాక్షి)**ముస్తాబాద్ మండల మద్దికు ంట గ్రామంలో ముది రాజుల కుల దేవత పెద్దమ్మ పెద్దిరాజుల జాతర కార్యక్రమంలో, పాల్గొన్నారు ఎంపీపీ జనగామ శరత్ రావు పోచమ్మ బోనాలు, పుట్టకు దాని పోసి డప్పు చప్పులతో ఆటపాటలతో బోనాలతో గ్రామం నుండి గుడి వరకు గ్రామ ప్రజలతో పాటు ఎంపీపీ, సడిమెల ఎల్లం, ఆనందరావు, పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ జినుక ఎల్లం, జినుక తిరుపతి , ముదిరాజ్ కుల బాంధవులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## హనుమాన్ ఆలయాన్ని దర్శించిన అరుణ తార

## బీబీ పాటిల్ గెలుపునకు ప్రార్థనలు



**బిచ్కుంద మద్నూర్ ఏప్రిల్ (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ పరిధి. లోని మద్నూర్ మండల ంలో గల సబాలత్ పూర్ హనుమాన్ మందిరంను బిజెపి జిల్లా అధ్యక్షురాలు జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణాతార దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ బాగుండాలని, పంటలు బాగా పండాలని కోరుకుంటున్నానని అదేవిధంగా జహీరాబాద్ పార్లమెంటు అభ్యర్థి బీబీ పాటిల్ గెలవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రావు కులకర్ణి, బిచ్కుంద మండల అధ్యక్షుడు మల్లికార్జున్ దేశాయ్, మద్నూర్ మండల అధ్యక్షులు తుకారం, బిచ్కుంద మండల ప్రధాన కార్యదర్శి జాదవ్ పండరి నాయక్, కృష్ణ పటేల్ , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాజ్యోతి స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆకునూరు పాఠశాలకు వాలిబాల్ ల పంపిణీ

## పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి చేతుల మీదుగా పంపిణీ



**సైదాపూర్ ఏప్రిల్ 23 (జనంసాక్షి )**క్రీడాజ్యోతి స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆకునూరు పాఠశాలకు మూడు వాలీబాల్ లు పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి తెలిపారు. మండలంలోని ఆకునూరు ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి చేతుల మీదుగా విద్యార్థులకు వాలిబాలను పంపిణీ చేశారు. అనంతరం బొట్ల రామస్వామి మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎస్ జీఎఫ్ క్రీడల్లో జిల్లా రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు క్రీడాజ్యోతి స్పోర్ట్స్ ఫౌండేషన్ వారు క్రీడాకారులకు ప్రోత్సాహకంగా వాలీబాల్ లు ఇచ్చారని అన్నారు. గత సంవత్సరం వేసవి కాల శిక్షణ శిబిరాలను ఆకునూర్ పాఠశాలలో నిర్వహించామని తద్వారా వాలీబాల్ లో పిల్లలు రాణించారని అన్నారు. ఈ సంవత్సరం కూడా ఆకునూరు ఉన్నత పాఠశాలలో వేసవికాలం వాలీబాల్ శిక్షణ శిబిరం ఉందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వాలీబాల్ లను పంపిణీ చేసిన క్రీడాజ్యోతి స్పోర్ట్స్ ఫౌండేషన్ చైర్మన్ హైదర్ పటేల్ సెక్రెటరీ గోవర్ధన్ రెడ్డిలకు వ్యాయామ ఉపాధ్యాయుడు భక్తు రాజకుమార్ కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శాంత కుమార్ సింగ్ బైరి సుధాకర్ రవీందర్ రెడ్డి హన్మండ్ల భాస్కర్ గోదారి సమ్మయ్య కోట సమ్మయ్య భక్తు రాజకుమార్ విజయ్ కుమార్ అంబికా రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఓట్లు అడిగే నైతిక హక్కు అర్వింద్ కి లేదు



**ఆర్మూర్, ఏప్రిల్ 23 ( జనం సాక్షి):**ఎంపీ అరవింద్ కు ఐదేళ్లకు రైతులు గుర్తుకు వచ్చారని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని పివిఆర్ భవన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీ అరవింద్ నిర్లక్ష్యం వల్లే పసుపు బోర్డు, చక్కెర కర్మాగారం, ఆర్మూర్-ఆదిలాబాద్ రైల్వే లైన్, లక్కంపల్లి సెజ్ లు ముందుకు తీసుకోపోలేకపోయారన్నారు. పనిచేయని కవితని ఆదర్శంగా తీసుకోవడం అరవిందు కే చెల్లుతుందన్నారు. ఐదేళ్లు కవితకు, ఐదేళ్లు అరవెందుకు ఎంపీగా అవకాశం ఇచ్చారని, ఈసారి తనకు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.రాష్ట్రంలో మార్పు కోరుకున్నట్లే దేశంలోనూ మార్పు కోరుకుంటున్నారని రాహుల్ గాంధీ ప్రధాని అయితారన్నారు.తడిసిన ధాన్యాన్ని ,రంగు మారిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్నారు. రుణా మాఫీ చేసి,ఖరీఫ్ కు కొత్త రుణాలు ఇవ్వనున్నామన్నారు. రైతులు, ప్రజల విషయంలో భాజపా, కాంగ్రెస్ విధానాలు ఏ విధంగా ఉందో ప్రజలు, రైతులు గమనించాలన్నారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని రైతులు ధర్నాలు చేస్తున్న బిజెపికి పట్టదం లేదన్నారు. బస్తా ఎరువుల సంచి పై ధరలు పెంచి, బస్తాలకు ఐదు కిలోల ఎరువును తగ్గించి బిజెపి ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందన్నారు. రైతుల రుణాలు మాఫీ చేస్తే సోమరిపోతులవుతారని చెపుతున్న బిజెపి మరి అదాని ,అంబానీలకు రుణమాఫీ చేస్తే వారు సోమరిపోతులుకారాన్ని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. కేంద్రం రైతుల మోటార్లకు మీటర్లు పెట్టే ఆలోచన చేస్తుందన్నారు. బిజెపి ఉచిత విద్యుత్తుకు వ్యతిరేక పార్టీ అన్నారు. రైతులను ఓటాడిగే నైతిక హక్కు అరవిందుకు లేదన్నారు. జూన్ నుంచి కొత్త బడ్జెట్ తో సంక్షేమ రైతుబంధువుల,ఉచితవిద్యుత్, ఉచిత వైద్యం, సంక్షేమ సంక్షేమ పథకాలు అన్ని%శీ%టిని ముందుకు తీసుకెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నారా చంద్రబాబు, పట్టణ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్,నాయకులు మారుతి రెడ్డి,అయ్యప్ప శ్రీనివాస్, మోత్కూర్ లింగా గౌడ్, జీవన్, సుంక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దీక్షా స్వాముల శోభాయాత్రఅన్నదానం



**ఎడపల్లి, ఏప్రిల్ 23 ( జనంసాక్షి ) :** హనుమాన్ జయంతిని పుష్కరిం చుకొని ఎడపల్లి మం డల కేంద్రంలో మంగళవారం హనుమాన్ దీక్షా స్వాముల ఆధ్వర్యంలో శోభాయాత్రను ఘన ంగా నిర్వహించారు. మం డల కేంద్రంలోని దాస్ హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటుచేసిన ఎ ˇన్నిధానం నుండి ర్యాలీగా బయలుదేరిన హనుమాన్ దీక్ష స్వాములు ప్రధాన వీధుల గుండా బస్టాండ్ మీదుగా గోవింద్ పూర్ హనుమాన్ ఆలయం వరకు హనుమ, రామ నామాలతో భజనలు చేస్తూ, డీజే సౌండ్ తో దీక్ష స్వాములు శోభాయాత్రను శోభాయ మాన ంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంల గోపి, బండ శివ, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా నూతనంగా నిర్మిస్తున్న రేణుక

## ఎల్లమ్మ ఆలయంలోహెూమం నిర్వహించిన గౌడ కులస్తులు

**వీణవంక ఏప్రిల్ 23(జనం సాక్షి)** వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ దేవాలయంలో పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గౌడ సంఘ కులస్తులు రేణుక ఎల్లమ్మ దేవాలయంలో గౌడ కుల దంపతులు అంగరంగ వైభవంగా ఘనంగా హెూమం నిర్వహించారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పోతిరెడ్డిపల్లి గ్రామ గౌడ కులస్తులు తో పాటు మహిళలు పాల్గొన్నారు

## వరి ధాన్య తూకంలో ఎలాంటి తేడాలు ఉండవద్దు

## డీసీసీ కార్యదర్శి చెలుకల తిరుపతి

**రుద్రంగి ఏప్రిల్ 23 (జనం సాక్షి )**
రుద్రంగి మార్కెట్ యార్డ్ తో పాటు వేములవాడ నియోజకవర్గంలోని అన్ని మార్కెట్ యార్డ్ కేంద్రాలలో రైతుల వద్ద నుండి సేకరిస్తున్న వరి ధాన్యాన్ని ఒకే విధంగా తూకం వేయాలని మంగళవారం స్థానిక వేములవాడ రైసు మిల్లర్ల యజమాన్యాన్ని డిసిసి కార్యదర్శి చేలుకల తిరుపతి మరియు రైతులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతుల వద్ద నుండి సేకరిస్తున్న వరి ధాన్యాన్ని నియోజకవర్గ పరిధిలోని అన్ని మార్కెట్ యార్డులలో ఒకే విధంగా అనగా 41 కిలోల 600 గ్రాములు తూకం వేయాలని తేడాలు ఉండద్దని రైస్ మిల్లర్ల యజమానులను కోరారు. రైస్ మిల్లర్లు మాట్లాడుతూ.... కేంద్రాలలో 41 కిలోల 600 గ్రాములు రైతుల వద్ద నుండి తూకం వేస్తామని ఈ కార్యక్రమంలో రైతులు ధర్నారెడ్డి, ఎర్రం రాజలింగం, బొల్లి దేవేందర్, నంద్యాడపు మల్లేశం, దారిశెట్టి బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.